తల్లిదండ్రులు మరియు పిల్లల యొక్క ప్రత్యేక విద్య హక్కులు
వైకల్యం కలిగిన వ్యక్తులకు విద్య చట్టం ప్రకారం, భాగం బి, మరియు
కాలిఫోర్నియా ఎడ్యుకేషన్ కోడ్

# విధానపరమైన భద్రత నోటీసు

అక్టోబర్ 2016 న సవరించబడినది

గమనిక: మీ పిల్లవాడి ప్రత్యేక విద్య కార్యక్రమాన్ని అందించడానికి బాధ్యులైన ఏదైనా పబ్లిక్ ఎడ్యుకేషన్ ఏజెన్సీని సూచిస్తూ స్కూల్ డిస్ట్రిక్ట్ అనే పదము ఈ డాక్యుమెంట్ మొత్తంలో ఉపయోగించబడినది. అసెస్మెంట్ అనే పదము మూల్యాంకనము లేదా పరీక్షించడం అనే అర్థం కలిగి ఉంటుంది. ఫెడరల్ మరియు స్టేట్ చట్టాలు ఈ నోటీసు అంతటా ఆంగ్ల సంక్షిప్త పదాలలో పేర్కొనబడ్డాయి, ఈ నోటిఫికేషన్ చివరి పేజీలోని పదకోశంలో ఇవి వివరించబడ్డాయి.

## విధారణపరమైన భద్రత నోటీసు అంటే ఏమిటి?

మూడు (3) సంవత్సరాల వయసు నుండి ఇరవై-ఒక్క (21) సంవత్సరాల వయసు మధ్య ఉండి వైకల్యం కలిగి ఉన్న పిల్లలు మరియు మేజర్ అయ్యే వయసైన పద్దెనిమిది (18) సంవత్సరాలకు చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, చట్టపరమైన సంరక్షకులు మరియు సరోగేట్ తల్లిదండ్రులకు, మీ విద్య హక్కులు లేదా విధానపరమైన భద్రతల గురించి పర్యావలోకనాన్ని ఈ సమాచారం అందిస్తుంది.

వైకల్యం కలిగిన వ్యక్తుల విద్య చట్టం (ఆంగ్లంలో, ఐడిఇఎగా సూచించబడింది) ప్రకారం విధానపరమైన భద్రత నోటీసు అవసరమైనది మరియు దీనిని మీకు అందించబడుతుంది:

- మీరు ఈ పత్రం కోసం అభ్యర్థించినప్పుడు
- మీ పిల్లవాడిని మొదటిసారిగా ప్రత్యేక విద్య అసెస్మెంట్ కొరకు సూచించినప్పుడు
- మీ పిల్లవాడి మూల్యాంకనం అంచనా వేయడానికి మీకు అసెస్మెంట్ ప్రణాళిక ఇచ్చిన ప్రతిసారి
- ఒక స్కూల్ సంవత్సరంలో మొదటి స్టేట్ లేదా తగిన ప్రక్రియ ఫిర్యాదును అందుకున్నప్పుడు, మరియు
- ప్లేస్మెంట్ మార్పు కలిగి ఉండేలా తొలగింపు కొరకు నిర్ణయం తీసుకున్నప్పుడు

(20 *USC* 1415[d]; 34 *CFR* 300.504; *EC* 56301[d] [2], *EC* 56321, మరియు 56341.1[g] [1])

## వైకల్యం కలిగిన వ్యక్తుల విద్య చట్టం (ఐడిఇఎ) అంటే ఏమిటి?

ఐడిఇఎ అనేది, వైకల్యం కలిగిన అర్హులైన పిల్లలకు‘‘ ఉచితంగా తగిన పబ్లిక్ విద్య) ’’ఆంగ్లంలో ఎఫ్ఎపిఇ అని సూచించబడింది (ను స్కూల్ డిస్ట్రిక్ట్ అందించాలి అని తెలియచేసే ఒక ఫెడరల్ చట్టం .ఉచితంగా తగిన పబ్లిక్ విద్య

అంటే వ్యక్తిగతీకరించబడిన విద్య కార్యక్రమము) ఆంగ్లంలో ఐఇపి అంటారు (లో వివరించినట్లు మరియు మీకు ఏవిధమైన ఖర్చు లేకుండా మీ పిల్లవాడికి పబ్లిక్ పర్యవేక్షణ క్రింద ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలు అందించబడుతుంది .

## నా పిల్లవాడి విద్య గురించి నిర్ణయాలలో నేను పాల్గొనవచ్చా?

మీ పిల్లవాడి ప్రత్యేక విద్య కార్యక్రమానికి సంబంధించి నిర్ణయం తీసుకునే ఏదైనా సమావేశంలో పాల్గొనడానికి మీకు తప్పక అవకాశం ఇవ్వబడుతుంది. మీ పిల్లవాడి యొక్క విద్యాపరమైన ప్లేస్మెంట్, లేదా అసెస్మెంట్, గుర్తింపు (అర్హత) గురించి మరియు మీ పిల్లవాడి ఎఫ్ఎపిఇ కి సంబంధించిన విషయాల గురించి జరిపే ఐఇపి టీమ్ సమావేశాలలో పాల్గొనే హక్కు మీకు ఉంది. (20 *USC* 1414[d] [1]B–[d][1][D]; 34 *CFR* 300.321; *EC* 56341[b], 56343[c])

పేరెంట్ లేదా సంరక్షకుడు, లేదా స్థానిక ఎడ్యుకేషనల్ ఏజెన్సీ (ఎల్ఇఎ), ఐఇపి అభివృద్ధిలో పాల్గొనే హక్కును మరియు ఐఇపి టీమ్ సమావేశాల ప్రొసీడింగ్స్‌ను ఎలక్ట్రానిక్‌గా ఆడియో టేప్ చేయగలిగే వారి ఉద్దేశ్యాన్ని ప్రారంభించే హక్కును కలిగి ఉంటారు. సమావేశానికి కనీసం 24 గంటల ముందు, సమావేశాన్ని రికార్డ్ చేయాలనే తమ ఉద్దేశ్యాన్ని పేరెంట్ లేదా సంరక్షకుడు ఐఇపి టీమ్ యొక్క సభ్యులకు తెలియచేయాలి.ఒకవేళ, ఐఇపి సమావేశం యొక్క ఎల్ఇఎ ఆడియో టేప్ రికార్డింగ్ కొరకు పేరెంట్ లేదా సంరక్షకుడు అంగీకరించకపోతే, సమావేశం ఆడియో టేప్ రికార్డర్ పై రికార్డ్ చేయబడదు.

మీ హక్కులలో, కార్యక్రమాల యొక్క అన్ని ఎంపికలతో సహా, ఎఫ్ఎపిఇ యొక్క అందుబాటు గురించి, మరియు పబ్లిక్ మరియు పబ్లిక్ కాని, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ కార్యక్రమాల గురించి సమాచారం కూడా ఉంటుంది. (20 *USC* 1401[3], 1412[a][3]; 34 *CFR* 300.111; *EC* 56301, 56341.1[g][1], and 56506)

## నేను మరింత సహాయాన్ని ఎక్కడ పొందగలను?

మీ పిల్లవాడి విద్య గురించి మీకు ఆందోళన ఉంటే, మీరు మీ పిల్లవాడి ఉపాధ్యాయుని లేదా అడ్మినిస్ట్రేటర్‌ని కలిసి మీ పిల్లవాడి గురించి మరియు మీరు ఎదురుకుంటున్న సమస్యల గురించి మాట్లాడటం అవసరం. మీ స్కూల్ డిస్ట్రిక్ట్ లేదా ప్రత్యేక విద్య స్థానిక ప్లాన్ ఏరియా (ఎస్ఇఎల్పిఎ) లోని సిబ్బంది, మీ పిల్లవాడి  విద్య, మీ హక్కులు, మరియు విధానపరమైన భద్రత గురించిన ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వగలరు. అలాగే, మీకు ఏదైనా ఆందోళన ఉంటే, ఈ అనధికారిక సంభాషణ మీ సమస్యని పరిష్కరిస్తుంది మరియు స్పష్టమైన సంభాషణ నిర్వహించడానికి సహాయపడుతుంది.

విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి తల్లిదండ్రులు మరియు విద్యావేత్తల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి అభివృద్ధి చేయబడిన కాలిఫోర్నియా పేరెంట్ సంస్థలలో (ఫ్యామిలీ ఎంపవర్మెంట్ సెంటర్స్ మరియు పేరెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్స్) ఒకదానికి సంప్రదించాలని కూడా మీరు కోరుకోవచ్చు. ఈ సంస్థల సంప్రదింపు సమాచారము సిడిఇ ప్రత్యేక విద్య కాలిఫోర్నియా పేరెంట్ సంస్థల వెబ్ పేజీ http://www.cde.ca.gov/sp/se/qa/caprntorg.asp లో చూడవచ్చు.

విధానపరమైన భద్రతలను మీరు అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి ఈ డాక్యుమెంట్ చివర అదనపు వనరులు జాబితా చేయబడ్డాయి.

**నా పిల్లవాడికి చెవిటితనం, వినడంలో ఇబ్బంది, అంధత్వం, అల్ప దృష్టి, లేదా చెవిటితనం-అంధత్వం కలిగి ఉంటే ఎలా?**

చెవిటితనం, వినడంలో ఇబ్బంది, అంధత్వం, అల్ప దృష్టి, లేదా చెవిటితనం-అంధత్వం కలిగిన పిల్లల కొరకు స్టేట్ స్పెషల్ స్కూల్స్ తమ ఈ మూడు సౌకర్యాలలో సేవలను అందిస్తున్నాయి: ఫ్రీమాంట్ మరియు రివర్‌సైడ్‌లోని చెవిటివారి కోసం కాలిఫోర్నియా పాఠశాలలు మరియు ఫ్రీమాంట్‌లోని కాలిఫోర్నియా స్కూల్ ఫర్ ది బ్లైండ్. శైశవ దశ నుండి 21 సంవత్సరాల వయసు వరకు చెవిటి వారి కోసం స్టేట్ స్కూల్స్ రెండిటిలో రెసిడెన్షియల్ మరియు డే స్కూల్ కార్యక్రమాలు అందించబడతాయి. అటువంటి కార్యక్రమాలను, కాలిఫోర్నియా స్కూల్ ఫర్ ది బ్లైండ్‌లో ఐదు నుండి 21 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులకు అందిస్తారు. స్టేట్ స్పెషల్ స్కూల్స్, అసెస్మెంట్ సేవలు మరియు సాంకేతిక సహాయం కూడా అందిస్తాయి. స్టేట్ స్పెషల్ స్కూల్స్ గురించి మరింత సమాచారం కొరకు, దయచేసి కాలిఫోర్నియా విద్య విభాగం (సిడిఇ) వెబ్‌సైట్‌ను http://www.cde.ca.gov/sp/ss/ సందర్శించండి లేదా మీ పిల్లవాడి యొక్క ఐఇపి టీమ్ సభ్యుల నుండి మరింత సమాచారాన్ని కోరండి.

## నోటిస్, ఆమోదం, అసెస్మెంట్, సరోగేట్ పేరెంట్ నియామకం, మరియు రికార్డుల ప్రాప్యత

### ముందస్తు లిఖితపూర్వక నోటీసు

#### నోటీసు ఎప్పుడు అవసరం అవుతుంది?

ప్రత్యేక అవసరాలు ఉన్న మీ పిల్లవాడి విద్యాపరమైన ప్లేస్మెంట్, అసెస్మెంట్, గుర్తింపులలో మార్పు లేదా ఉచితంగా తగిన పబ్లిక్ విద్య అందించడాన్ని ప్రారంభించడానికి స్కూల్ డిస్ట్రిక్ట్ తిరస్కరించినప్పుడు లేదా ప్రతిపాదించినప్పుడు ఈ నోటీసును ఇవ్వాలి. (20 *USC* 1415[b][3] మరియు (4), 1415[c][1], 1414[b][1]; 34 *CFR* 300.503; *EC* 56329 మరియు 56506[a])

మూల్యాంకనం కొరకు మీరు లిఖితపూర్వక అభ్యర్థన చేసిన పదిహేను (15) రోజులలోగా అసెస్మెంట్ ప్రణాళిక లేదా వ్రాతపూర్వక నోటీసులో మీ పిల్లవాడి యొక్క ప్రతిపాదిత మూల్యాంకనం గురించి స్కూల్ డిస్ట్రిక్ట్ మీకు సమాచారం ఇవ్వాలి. ఇలా చేయడం స్పష్టంగా సాధ్యం కాకపోతే తప్ప, నోటీసు అర్థం చేసుకోగలిగేలా ఉండాలి మరియు మీ స్థానిక భాషలో ఉండాలి లేదా ఏదైనా ఇతర సంభాషణ పద్ధతిలో ఉండాలి. (34 *CFR* 300.304; *EC* 56321)

#### నోటీసు నాకు ఏమి తెలియచేస్తుంది?

ముందస్తు లిఖితపూర్వక నోటీసులో ఈ క్రిందివి ఉండాలి:

1. స్కూల్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదించిన లేదా తిరస్కరించిన చర్యల వివరణ

2. అటువంటి చర్య ఎందుకు ప్రతిపాదించబడినది లేదా తిరస్కరించబడినది అనే వివరణ
3. ప్రతిపాదించిన లేదా తిరస్కరించిన చర్యకు ఆధారంగా ఉపయోగించిన ప్రతి అసెస్మెంట్ ప్రక్రియ, రికార్డ్, లేదా నివేదిక యొక్క వివరణ
4. వైకల్యం కలిగిన పిల్లవాడి తల్లిదండ్రులు విధానపరమైన భద్రత ప్రకారము సంరక్షణ కలిగి ఉన్నారని ప్రకటన
5. తల్లిదండ్రులు ఈ భాగం యొక్క నిబంధనలను అర్థం చేసుకోవడంలో సహాయం కొరకు సంప్రదించడానికి వనరులు
6. ఐఇపి సభ్యులు పరిగణించిన ఇతర ఎంపికలు మరియు ఆ ఎంపికలు తిరస్కరించబడటానికి కారణాల వివరణ; మరియు
7. ప్రతిపాదించిన లేదా తిరస్కరించిన చర్యకు సంబంధించిన ఏవైనా ఇతర కారకాల వివరణ

తల్లిదండ్రుల ఆమోదం

**అసెస్మెంట్ కొరకు నా ఆమోదం ఎప్పుడు అవసరము?**

మీ పిల్లవాడిని ప్రత్యేక విద్య సేవల కొరకు సూచించే హక్కు మీకు ఉంది. మీ పిల్లవాడి మొదటి ప్రత్యేక విద్య అసెస్మెంట్ కొనసాగడానికి ముందు మీరు అవగాహనపూర్వక, లిఖిత ఆమోదాన్ని అందించాలి. ప్రతిపాదిత అసెస్మెంట్ ప్రణాళికను అందుకున్నప్పటి నుండి నిర్ణయం తీసుకునేందుకు కనీసం పదిహేను (15) రోజులు సమయం తల్లితండ్రులకు ఉంటుంది. ఆమోదం అందుకున్న తక్షణమే అసెస్మెంట్ ప్రారంభం కావచ్చు మరియు మీ ఆమోదం అందించిన అరవై (60) రోజులలోగా ఐఇపి అభివృద్ధి చేయాలి మరియు పూర్తి చేయాలి.

**సేవల కొరకు నా ఆమోదం ఎప్పుడు అవసరం?**

స్కూల్ డిస్ట్రిక్ట్ మీ పిల్లవాడికి ప్రత్యేక విద్య మరియు సంబంధింత సేవలను అందించడానికి ముందు మీరు అవగాహనాపూర్వక, లిఖిత ఆమోదాన్ని అందించాలి.

**ఒక పేరెంట్ ఆమోదాన్ని అందించనప్పుడు జరిగే ప్రక్రియలు ఏమిటి?**

ప్రారంభ అసెస్మెంట్ కొరకు మీరు ఆమోదాన్ని ఇవ్వనప్పుడు లేదా ఆమోదం ఇవ్వాలన్న అభ్యర్ధనకు స్పందించడంలో మీరు విఫలం అయినప్పుడు, డ్యూ ప్రాసెస్ ప్రక్రియలను ఉపయోగించి, స్కూల్ డిస్ట్రిక్ట్ ప్రారంభ అసెస్మెంట్‌ను కొనసాగిస్తుంది.

సేవలు అందించే ఆమోదాన్ని ఒకవేళ మీరు తిరస్కరిస్తే, స్కూల్ డిస్ట్రిక్ట్ ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందించదు మరియు డ్యూ ప్రాసెస్ ప్రక్రియల ద్వారా సేవలను అందించాలని కోరదు.

ఒకవేళ మీ పిల్లవాడి కొరకు ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలకు మీరు లిఖితపూర్వక ఆమోదాన్ని అందచేసి, ఐఇపి యొక్క అన్నీ విభాగాలకు ఆమోదం ఇవ్వనప్పుడు, మీరు ఆమోదం ఇచ్చిన కార్యక్రమల యొక్క విభాగాలను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే అమలు చేయాలి.

మీ పిల్లవాడికి ఉచితంగా అందించే తగిన పబ్లిక్ విద్యను అందించడానికి మీరు ఆమోదం తెలియచేయని ప్రతిపాదిత ప్రత్యేక విద్య కార్యక్రమ విభాగము పిల్లవాడికి అందించడం తప్పనిసరి అని స్కూల్ డిస్ట్రిక్ట్ నిర్ధారిస్తే, డ్యూ ప్రాసెస్ విచారణను ప్రారంభించాలి. ఒకవేళ డ్యూ ప్రాసెస్ విచారణను నిర్వహిస్తే, విచారణ నిర్ణయం తుది నిర్ణయము అవుతుంది మరియు దీనికి కట్టుబడి ఉండాలి.

పునఃమూల్యాంకనల విషయంలో, మీ ఆమోదాన్ని పొందడానికి సహేతుకమైన చర్యలను స్కూల్ డిస్ట్రిక్ట్ డాక్యుమెంట్ చేయాలి. ఒకవేళ మీరు స్పందించకపోతే, మీ ఆమోదం లేకుండానే పునఃమూల్యాంకనానికి స్కూల్ డిస్ట్రిక్ట్ కొనసాగవచ్చు. (20 *USC* 1414[a][1][D] మరియు 1414[c]; 34 *CFR* 300.300; *EC* 56506[e], 56321[c] మరియు [d], మరియు 56346).

నా ఆమోదాన్ని నేను ఎప్పుడు రద్దు చేసుకోవచ్చు?

ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవల ఏర్పాటు తరువాత ఏ సమయంలో అయినా, ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను కొనసాగించడానికి, పిల్లవాడి తల్లితండ్రులు ఆమోదాన్ని లిఖితపూర్వకంగా రద్దు చేసుకుంటే, అప్పుడు పబ్లిక్ ఏజెన్సీ:

1. పిల్లవాడికి ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందించడాన్ని కొనసాగించకపోవచ్చు, అయితే అటువంటి సేవలను నిలిపివేసే ముందు 34 *CFR* సెక్షన్ 300.503 కి అనుగుణంగా ముందస్తు లిఖితపూర్వక నోటీసును తప్పక అందించాలి

2. (34 *CFR* సెక్షన్ 300.506 క్రింద మధ్యవర్తి ప్రక్రియలు లేదా 34 *CFR* సెక్షన్ 300.507 నుంచి 300.516 ప్రకారము డ్యూ ప్రాసెస్ ప్రక్రియలతో సహా) భాగం 300 34 *CFR* యొక్క ఉపభాగం *E* లోని ప్రక్రియలను పిల్లవాడికి సేవలను అందించడానికి అంగీకారం లేదా రూలింగ్‌ను పొందడానికి ఉపయోగించకపోవచ్చు.

3. పిల్లవాడికి ఇకపై ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందించడంలో విఫలం అయినందుకు పిల్లవాడికి అందుబాటులో ఉన్న ఉచితంగా అందించే తగిన పబ్లిక్ విద్య (ఎఫ్ఎపిఇ) అందించవలసిన అవసరాన్ని ఉల్లంఘించినట్లు పరిగణించబడదు

4. పిల్లవాడికి ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందించడం కొనసాగించడం కొరకు 34 *CFR* సెక్షన్స్ 300.320 మరియు 300.324 ప్రకారము ఐఇపి టీమ్ సమావేశ పరచడం లేదా అబివృద్ధి చేయవలసిన అవసరం లేదు

దయచేసి గమనించండి, 34 *CFR* సెక్షన్ 300.9 (c)(3) ప్రకారము, పిల్లవాడు ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందుకోవడం ప్రారంభించిన తరువాత, తల్లిదండ్రులు తమ పిల్లవాడి యొక్క ప్రత్యేక విద్య సేవలను అందుకునేందుకు ఆమోదాన్ని లిఖితపూర్వకంగా రద్దు చేసుకుంటే, పిల్లవాడు ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందుకున్న సూచనలను ఆమోదాన్ని రద్దు చేసుకున్న కారణంగా, పిల్లవాడి విద్య రికార్డుల నుండి తొలగించవలసిన అవసరం పబ్లిక్ ఏజెన్సీకి ఉండదు.

సరోగేట్ పేరెంట్ నియామకం

**తల్లితండ్రులను గుర్తించలేకపోతే లేదా ఆచూకీ కనిపెట్టలేకపోతే ఏమి జరుగుతుంది?**

స్కూల్ డిస్ట్రిక్ట్ **తల్లితండ్రులను** గుర్తించలేకపోయినప్పుడు మరియు పేరెంట్ యొక్క ఆచూకీ కనిపెట్టలేకపోయినప్పుడు, వైకల్యం కలిగిన పిల్లవాడి తల్లిదండ్రుల బదులు సరోగేట్ **తల్లితండ్రులు**గా వ్యవహరించడానికి ఒక వ్యక్తి కేటాయించబడ్డాడని, స్కూల్ డిస్ట్రిక్స్ నిర్ధారించుకోవాలి.

పిల్లవాడు ఒక తోడులేని నిరాశ్రయుడైన వ్యక్తి, ఒక అడ్జ్యూడికేటెడ్ డిపెండెంట్ లేదా స్టేట్ వెల్ఫేర్ మరియు ఇన్స్టిట్యూషన్ కోడ్ ప్రకారము న్యాయస్థానం రక్షణలో ఉన్న వ్యక్తి అయితే, మరియు ప్రత్యేక విద్యకు సూచించబడితే లేదా ఇప్పటికే ఐఇపి కలిగి ఉంటే కూడా ఒక సరోగేట్ **తల్లితండ్రులను** నియమించవచ్చు. (20 *USC* 1415[b][2] ; 34 *CFR* 300.519; *EC* 56050; GC 7579.5 మరియు 7579.6)

**వివక్షలేని అసెస్మెంట్**

**ప్రత్యేక విద్య సేవలకు నా పిల్లవాడు ఎలా అసెస్ చేయబడతాడు?**

అనుమానిత వైకల్యం యొక్క అన్ని విషయాలలో మీ పిల్లవాడిని అసెస్మెంట్ చేయించే హక్కు మీకు ఉంది. అసెస్మెంట్ మరియు ప్లేస్మెంట్ కొరకు ఉపయోగించే మెటీరియల్స్ మరియు ప్రక్రియలు జాతి, సంస్కృతి, లేదా లింగపరంగా వివక్షపూరితంగా ఉండకూడదు.

అలా ఇవ్వడం లేదా నిర్వహించడం స్పష్టంగా సాధ్యం కాకపోతే తప్ప, అసెస్మెంట్ మెటీరియల్స్ ఇవ్వడం మరియు పరీక్షను నిర్వహించడం మీ పిల్లవాడి మాతృభాషలో లేదా సంభాషణ మాధ్యమంలో జరగాలి మరియు పిల్లవాడికి తెలిసినది మరియు విద్యాపరంగా, అభివృద్ధిపరంగా, మరియు క్రియాత్మకంగా ఏమి చేయగలడో ఖచ్చితమైన సమాచారం తెలుసుకోగలిగే రూపంలో అందించాలి.

మీ పిల్లవాడి కొరకు ఎఫ్ఎపిఇ అభివృద్ధి చేయడానికి మరియు అర్హతను నిర్ణయించడానికి ఏ ఒక్క ప్రక్రియ ఏకైక ప్రమాణం కాదు. (20 *USC* 1414[b][1]–[3], 1412[a][6][B]; 34 *CFR* 300.304; *EC* 56001[j] మరియు 56320)

**వ్యక్తిగత విద్యాపరమైన అసెస్మెంట్స్**

**డిస్ట్రిక్ట్ యొక్క ఖర్చుతో నా పిల్లవాడు వ్యక్తిగతంగా పరీక్షించబడతాడా?**

ఒకవేళ స్కూల్ డిస్ట్రిక్ట్ నిర్వహించిన అసెస్మెంట్ ఫలితాలతో మీరు అంగీకరించకపోతే, పబ్లిక్ ఖర్చుతో, పబ్లిక్ ఖర్చుతో అసెస్మెంట్ నిర్వహించడానికి అర్హుడైన వ్యక్తితో వ్యక్తిగతంగా విద్యాపరమైన అసెస్మెంట్ నిర్వహించమని కోరే హక్కు మీకు ఉంటుంది.

పబ్లిక్ ఏజెన్సీ నిర్వహించిన మూల్యాంకనంతో ప్రతిసారీ పేరెంట్ అంగీకరించని పక్షంలో, పబ్లిక్ ఖర్చుతో కేవలము ఒక వ్యక్తిగత విద్యాపరమైన మూల్యాంకనానికి మాత్రమే పేరెంట్ హక్కు కలిగి ఉంటారు.

మీ వ్యక్తిగత విద్యాపరమైన అసెస్మెంట్ అభ్యర్ధనకు స్కూల్ డిస్ట్రిక్ట్ స్పందించాలి మరియు వ్యక్తిగత విద్యాపరమైన అసెస్మెంట్‌ను ఎక్కడ పొందాలి అనే విషయం పై మీకు సమాచారాన్ని అందించాలి.

ఒకవేళ డిస్ట్రిక్ట్ యొక్క అసెస్మెంట్ ఖచ్చితమైనది అని స్కూల్ డిస్ట్రిక్ట్ విశ్వసిస్తే మరియు వ్యక్తిగత అసెస్మెంట్ అవసరంపై విబేధిస్తే, అసెస్మెంట్ ఖచ్చితమైనది అని నిరూపించడానికి స్కూల్ డిస్ట్రిక్ట్ డ్యూ ప్రాసెస్ విచారణను అభ్యర్ధించవచ్చు. ఒకవేళ డిస్ట్రిక్ట్ ప్రబలంగా ఉన్నప్పటికీ, పబ్లిక్ ఖర్చుతో కాకుండా వ్యక్తిగత అసెస్మెంట్‌కు మీకు హక్కు ఉంటుంది. వ్యక్తిగత అసెస్మెంట్లను ఐఇపి టీమ్ పరిగణించాలి.

డిస్ట్రిక్ట్ అసెస్మెంట్ ప్రక్రియలు విద్యార్థుల యొక్క ఇన్-క్లాస్ పరిశీలనలను అనుమతిస్తాయి. ఒకవేళ ఆసెస్మెంట్ సమయంలో స్కూల్ డిస్ట్రిక్ట్ మీ పిల్లవాడిని అతని లేదా ఆమె యొక్క తరగతిలో పరిశీలిస్తే, లేదా ఒకవేళ పరిశీలించడానికి స్కూల్ డిస్ట్రిక్ట్ అనుమతించబడితే, వ్యక్తిగత విద్యాపరమైన అసెస్మెంట్ నిర్వహిస్తున్న వ్యక్తిని కూడా మీ పిల్లవాడిని తరగతిలో పరిశీలించడానికి అనుమతించాలి.

**మీ పిల్లవాడికి ఒక కొత్త స్కూల్ సెట్టింగ్‌ను స్కూల్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదిస్తే మరియు ఒక వ్యక్తిగత విద్యాపరమైన అసెస్మెంట్ నిర్వహించబడుతుంటే, ప్రతిపాదిత కొత్త సెట్టింగ్‌ను మొదట పరిశీలించడానికి వ్యక్తిగత నిపుణుడుని అనుమతించాలి. (20 *USC* 1415[b][1] మరియు [d][2][A]; 34 *CFR* 300.502; *EC* 56329[b] మరియు [c])**

**విద్యాపరమైన రికార్డులకు ప్రాప్యత**

**నా పిల్లవాడి విద్యాపరమైన రికార్డులను నేను పరిశీలించగలనా?**

మీ పిల్లవాడి యొక్క ఐఇపి సమావేశానికి ముందు లేదా డ్యూ ప్రాసెస్ విచారణకి ముందు, ఎటువంటి ఆలస్యం లేకుండా, మీ పిల్లవాడి విద్యాపరమైన రికార్డులను అన్నిటినీ పరిశీలించే మరియు సమీక్షించే హక్కు మీకు ఉంది. ఒకవేళ మీరు అభ్యర్థిస్తే, లిఖిత లేదా మౌఖిక అభ్యర్థనను అందుకున్న ఐదు (5) వ్యాపార దినాలలోగా రికార్డులు మరియు కాపీలకు ప్రాప్యతను మీ స్కూల్ డిస్ట్రిక్ట్ అందించాలి. (*EC* 49060, 56043[n], 56501[b][3], మరియు 56504)

# వివాదాలు ఎలా పరిష్కరించబడతాయి

**డ్యూ ప్రాసెస్ విచారణ**

**డ్యూ ప్రాసెస్ విచారణ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది?**

మీ పిల్లవాడి గుర్తింపు, మరియు విద్యాపరమైన ప్లేస్మెంట్ లేదా అసెస్మెంట్ లేదా ఎఫ్ఎపిఇ అందించడానికి సంబంధించి పక్షపాత రహిత డ్యూ ప్రాసెస్ విచారణను కోరడానికి మీకు హక్కు ఉంది. డ్యూ ప్రాసెస్ ఫిర్యాదుకి ఆధారం అయ్యే చర్యల గురించి మీకు తెలిసి లేదా తెలిసి ఉండాల్సిన తేదీ నుండి రెండు సంవత్సరాలలోగా డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు అభ్యర్థనను దాఖలు చేయాలి. (20 *USC* 1415[b][6]; 34 *CFR* 300.507; *EC* 56501 మరియు 56505[l]).

**మధ్యవర్తిత్వం మరియు ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం**

**వివాదాన్ని పరిష్కరించడానికి మధ్యవర్తిత్వాన్ని లేదా ప్రత్యామ్నాయ మార్గాన్ని నేను అభ్యర్థించవచ్చా?**

డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు అభ్యర్థనను చేసే ముందు లేదా తరువాత, మధ్యవర్తిత్వం కొరకు అభ్యర్థనను చేయవచ్చు.

వివాదాలను, డ్యూ ప్రాసెస్ విచారణ కంటే తక్కువ ప్రతికూలమైన మధ్యవర్తిత్వం లేదా ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం (ఎడిఆర్) ద్వారా వివాదాలను పరిష్కరించమని మీరు స్కూల్ డిస్ట్రిక్ట్‌ను కోరవచ్చు. వివాద పరిష్కారానికి ఎడిఆర్ మరియు మధ్యవర్తిత్వం స్వచ్ఛంద పద్ధతులు మరియు డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు మీ హక్కును ఆలస్యం చేయడానికి ఉపయోగించబడకపోవచ్చు.

**ముందస్తు-విచారణ మధ్యవర్తిత్వ కాన్ఫరెన్స్ అంటే ఏమిటి?**

మీరు డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు అభ్యర్థనను దాఖలు చేయడానికి ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారాన్ని కోరవచ్చు. పిల్లవాడి గుర్తింపు, అసెస్మెంట్, లేదా విద్యాపరమైన ప్లేస్మెంట్ లేదా ఎఫ్ఎపిఇకి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రతికూలత లేని విధానంలో నిర్వహించే ఒక అనధికారిక పద్ధతి కాన్ఫరెన్స్.

ముందస్తు-విచారణ మధ్యవర్తిత్వ కాన్ఫరెన్స్‌లో, తల్లితండ్రులు లేదా స్కూల్ డిస్ట్రిక్ట్‌కి, న్యాయవాదులు కాని ప్రతినిధులు తోడుంటారు లేదా సలహా ఇస్తారు మరియు కాన్ఫరెన్స్‌కి ముందు లేదా తరువాత న్యాయవాదిని సంప్రదించవచ్చు. అయితే, ముందస్తు-విచారణ మధ్యవర్తిత్వ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడం లేదా దానిని అభ్యర్థించడం, డ్యూ ప్రాసెస్ విచారణను అభ్యర్థించడానికి ముందు చేయాలన్న నిబంధన లేదు.

ముందస్తు-విచారణ మధ్యవర్తిత్వం కొరకు అభ్యర్థనలు అన్నిటినీ సూపరింటెండెంట్‌కి దాఖలు చేయాలి. సూపరింటెండెంట్‌కి ముందస్తు-విచారణ మధ్యవర్తిత్వ కాన్ఫరెన్స్ కొరకు లిఖితపూర్వక అభ్యర్థనను దాఖలు చేసిన పార్టీ, అదే సమయంలో ఎదుటి పార్టీకి అభ్యర్థన యొక్క కాపీని అందించాలి.

రెండు పార్టీలు సమయాన్ని పొడిగించడానికి అంగీకరిస్తే తప్ప, సూపరింటెండెంట్, మధ్యవర్తిత్వ అభ్యర్థనను అందుకున్న పదిహేను (15) రోజులలోగా ముందస్తు విచారణ మధ్యవర్తిత్వాన్ని షెడ్యూల్ చేయాలి మరియు మధ్యవర్తిత్వ అభ్యర్థనను అందుకున్న ముప్పై (30) రోజులలోగా పూర్తి చేయాలి. ఒకవేళ ఏదైనా పరిష్కారానికి వస్తే, పరిష్కారంలో తెలియజేసిన ప్రకారము, చట్టబద్ధంగా కట్టుబడే లిఖిత ఒప్పందాన్ని పార్టీలు అమలు చేయాలి. మధ్యవర్తిత్వ ప్రక్రియ సమయంలో చర్చలు అన్నీ రహస్యంగా ఉండాలి. అన్ని ప్రీహియరింగ్ మధ్యవర్తిత్వ సమావేశాలు సకాలంలో షెడ్యూల్ చేయబడతాయి మరియు పార్టీలకు సహేతుకమైన సౌకర్యవంతమైన సమయం మరియు ప్రదేశంలో నిర్వహించబడతాయి. సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే అన్ని పార్టీలు, మధ్యవర్తిత్వ సమావేశాన్ని అభ్యర్థించిన పార్టీకి తగిన డ్యూ ప్రాసెస్ విచారణ కోసం దాఖలు చేసే అవకాశం ఉంది. (EC 56500.3 మరియు 56503)

**డ్యూ ప్రాసెస్ హక్కులు**

**నా డ్యూ ప్రాసెస్ హక్కులు ఏమిటి?**

మీకు ఈ హక్కులు ఉంటాయి:

1. ప్రత్యేక విద్య మరియు అడ్మినిస్ట్రేటివ్ విచారణల పాలక చట్టాల గురించి అవగాహన ఉన్న వ్యక్తి ముందు స్టేట్ స్థాయిలో న్యాయమైన మరియు పక్షపాతం లేని అడ్మినిస్ట్రేటివ్ విచారణను పొందడం. (20 *USC* 1415[f][1][A], 1415[f][3][A]-[D]; 34 *CFR* 300.511; *EC* 56501[b][4])
2. వైకల్యం ఉన్న పిల్లల గురించి అవగాహన ఉన్న వ్యక్తులు మరియు/లేదా న్యాయవాదులను తోడు తెచ్చుకోవడం మరియు వారి సలహాలను పొందడం (*EC* 56505 [e][1])
3. సాక్ష్యాలు, లిఖిత వాదనలు, మరియు మౌఖిక వాదనలను అందించడం (*EC* 56505[e][2])
4. విబేధించడం, క్రాస్ ఎగ్జామినేసన్ చేయడం, మరియు సాక్షులు హాజరు కావలసిన అవసరం కలిగి ఉండటం (*EC* 56505[e][3])
5. వాస్తవాలు మరియు నిర్ణయాలను కనుగొనడంతో సహా, లిఖితపూర్వక లేదా, పేరెంట్ యొక్క ఎంపిక ప్రకారము, విచారణ యొక్క ఒక వెర్బాటిమ్ రికార్డును అందుకోవడం (*EC* 56505[e][4])

6. విచారణలో మీ పిల్లవాడు హాజరు అయ్యేలా చూడండి (*EC* 56501[c][1])

7. విచారణ పబ్లిక్ కొరకు అందుబాటులో ఉండటం లేదా లేకపోవడం (*EC* 56501[c][2])
8. ఆ తేదీ నాటికి పూర్తయిన అసెస్మెంట్లతో సహా, డాక్యుమెంట్ల కాపీలు మరియు సిఫార్సులు, మరియు సాక్షుల జాబితా మరియు వారి సాక్ష్యం యొక్క సాధారణ క్షేత్రం యొక్క కాపీలను విచారణకి ముందు ఐదు (5) వ్యాపార దినాలలోగా అందుకోవాలి. (*EC* 56505[e][7] మరియు 56043[v])
9. విచారణకు కనీసం పది (10) క్యాలెండర్ దినాల ముందు, ఎదుటి పార్టీల నుండి సమస్యలు మరియు వాటికి వారి ప్రతిపాదిత పరిష్కారాల గురించి సమాచారం అందుకొని ఉండాలి. (*EC* 56505[e][6])
10. ఒక ఇంటర్ప్రిటర్‌ను ఉండాలి(CCR 3082[d])
11. విచారణ కాలక్రమం యొక్క పొడిగింపును అభ్యర్థించడం (*EC* 56505[f][3])
12. డ్యూ ప్రాసెస్ విచారణ జరుగుతుండగా ఏ సమయంలో అయినా మధ్యవర్తిత్వ కాన్ఫరెన్స్‌ను కలిగి ఉండటం (*EC* 56501[b][2]), మరియు
13. ఒక న్యాయవాది ప్రాతినిధ్యం వహించాలన్న భావనను కలిగి ఉన్నట్లు ఎదుటి పార్టీ నుండి నోటీసును విచారణకు కనీసం పదిరోజులకు ముందుగా అందుకోవడం (*EC* 56507[a]). (20 *USC* 1415[e]; 34 *CFR* 300.506, 300.508, 300.512 మరియు 300.515)

**లిఖితపూర్వక డ్యూ ప్రాసెస్ ఫిర్యాదును దాఖలు చేయడం**

**నేను డ్యూ ప్రాసెస్ విచారణను ఎలా అభ్యర్థించాలి?**

డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు లిఖితపూర్వక అభ్యర్థనను మీరు దాఖలు చేయాలి. మీరు లేదా మీ ప్రతినిధి ఈ క్రింది సమాచారాన్ని మీ అభ్యర్థన ప్రకారం సమర్పించవలసి ఉంటుంది:

1. పిల్లవాడి పేరు
2. పిల్లవాడి ఇంటి చిరునామా
3. పిల్లవాడు హాజరవుతున్న స్కూల్ యొక్క పేరు
4. నిరాశ్రయుడైన పిల్లవాడి విషయంలో, అందుబాటులో ఉన్న పిల్లవాడి సంప్రదింపు సమాచారము మరియు పిల్లవాడి హాజరవుతున్న స్కూల్ పేరు, మరియు
5. సమస్య యొక్క స్వభావం వివరణ, సమస్య(ల)కు సంబంధించిన వాస్తవాలతో సహా మరియు సమస్య(ల) యొక్క ప్రతిపాదిత పరిష్కారము

డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు దాఖలు చేస్తున్న పార్టీ ఎదుటి పార్టీకి లిఖితపూర్వక అభ్యర్థన యొక్క కాపీని తప్పక ఇవ్వాలని ఫెడరల్ మరియు స్టేట్ చట్టాలు నిర్దేశిస్తాయి. (20 *USC* 1415[b][7], 1415[c][2]; 34 *CFR* 300.508; *EC* 56502[c][1])

డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు దాఖలు చేయడానికి ముందు, స్కూల్ డిస్ట్రిక్ట్ ఒక పరిష్కార సెషన్‌ను సమావేశపరచి విషయాన్ని పరిష్కరించే అవకాశాన్ని ఇస్తుంది, ఇది తల్లిదండ్రులు మరియు డ్యూ ప్రాసెస్ విచారణ అభ్యర్థనలో గుర్తించిన వాస్తవాల యొక్క నిర్దిష్ట అవగాహన కలిగి ఉన్న ఐఇపి టీమ్ యొక్క సంబంధింత సభ్యుల మధ్య ఒక సమావేశం. (20 *USC* 1415[f][1][B]; 34 *CFR* 300.510)

**పరిష్కార సెషన్‌లో ఏమి ఉంటాయి?**

తల్లిదండ్రుల డ్యూ ప్రాసెస్ విచారణ అభ్యర్థన నోటీసును అందుకున్న పదిహేను (15) రోజులలోగా పరిష్కార సెషన్స్ సమావేశ పరచబడతాయి. సెషన్‌లో నిర్ణయం తీసుకునే అధికారం ఉన్న స్కూల్ డిస్ట్రిక్ట్ ప్రతినిధి ఉంటారు మరియు తల్లితండ్రులతో పాటు ఒక న్యాయవాది అందుబాటులో ఉంటే తప్ప స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క న్యాయవాది చేర్చబడరు. డ్యూ ప్రాసెస్ విచారణ అభ్యర్థన యొక్క ఆధారం అయిన డ్యూ ప్రాసెస్ విచారణ నిజాలను పిల్లవాడి పేరెంట్ చర్చించవచ్చు.

పేరెంట్ మరియు స్కూల్ డిస్ట్రిక్ట్ లిఖితపూర్వకంగా సమావేశాన్ని నిలిపివేయడానికి అంగీకరిస్తే పరిష్కార సెషన్ అవసరం లేదు. ఒకవేళ డ్యూ ప్రాసెస్ విచారణ సమస్యను ముప్పై (30) రోజులలోగా స్కూల్ డిస్ట్రిక్ట్ పరిష్కరించకపోతే, డ్యూ ప్రాసెస్ విచారణ జరుగుతుంది. ఒకవేళ ఏదైనా పరిష్కారానికి వస్తే, పార్టీలు చట్టబద్ధమైన కట్టుబాటు ఒప్పందాన్ని అమలు చేస్తారు. (20 *USC* 1415[f][1][B]; 34 *CFR* 300.510)

**ప్రొసీడింగ్స్ సమయంలో నా పిల్లవాడి ప్లేస్మెంట్ మారుతుందా?**

అడ్మినిస్ట్రేటివ్ లేదా న్యాయపరమైన ప్రొసీడింగ్స్‌లో ప్రమేయం ఉన్న పిల్లవాడు, మీరు మరియు స్కూల్ డిస్ట్రిక్ట్ మరొక ఏర్పాటు పై అంగీకారానికి వస్తే తప్ప, ప్రస్తుతం ఉన్న విద్యాపరమైన ప్లేస్మెంట్ లోనే ఉంచాలి. ఒకవేళ మీరు ఒక పబ్లిక్ స్కూల్‌లో మీ పిల్లవాడి కొరకు ప్రారంభ ప్రవేశానికి దరఖాస్తు చేసుకుంటుంటే, ప్రొసీడింగ్స్ అన్నీ ముగిసే వరకు, మీ అనుమతితో పిల్లవాడిని పబ్లిక్ స్కూల్ ప్రోగ్రాంలో ఉంచుతారు. (20 *USC* 1415[j]; 34 *CFR* 300.518; *EC* 56505[d])

**నిర్ణయం పై అప్పీల్‌కి వెళ్లవచ్చా?**

విచారణ నిర్ణయమే తుది నిర్ణయం మరియు రెండు పార్టీలు దానికి కట్టుబడి ఉండాలి. తుది నిర్ణయం వచ్చిన 90 రోజులలోగా స్టేట్ లేదా ఫెడరల్ కోర్టులో సివిల్ చర్యను దాఖలు చేయడం ద్వారా ఏదైనా పార్టీ, విచారణ యొక్క తీర్పుపై అప్పీల్ చేయవచ్చు. (20 *USC* 1415[i][2] and [3][A], 1415[l]; 34 *CFR* 300.516; *EC* 56505[h] మరియు [k], *EC* 56043[w])

**నా న్యాయవాదుల రుసుమును ఎవరు చెల్లిస్తారు?**

డ్యూ ప్రాసెస్ విచారణకు సంబంధించి ఏదైనా చర్య లేదా ప్రొసీడింగ్ లో, న్యాయస్థానం తన అభీష్టం మేరకు, మీరు విచారణలో ప్రబలంగా ఉన్న పార్టీ అయితే, వైకల్యం ఉన్న పిల్లవాడి పేరెంట్ గా మీ ఖర్చులలో భాగంగా మీకు సముచితమైన న్యాయవాది రుసుములను ఇవ్వవచ్చు. పార్టీల అంగీకారంతో అడ్మినిస్ట్రేటివ్ విచారణ ముగిసిన తరువాత

కూడా సముచిత న్యాయవాది రుసుమును ఇవ్వవచ్చు. (20 *USC* 1415[i][3][B]–[G]; 34 *CFR* 300.517; *EC* 56507[b])

ఒకవేళ ఈ క్రింది తెలియచేసిన పరిస్థితులు తలెత్తితే రుసుమును తగ్గించవచ్చు:

1. వివాదం యొక్క తుది పరిష్కారాన్ని మీరు అసమంజసంగా ఆలస్యం చేశారు అని కోర్టు కనుగొంటే
2. సహేతుకంగా ఒకేలాంటి నైపుణ్యము, కీర్తి, మరియు అనుభవం గల న్యాయవాదులచే అందించే ఒకే విధమైన సేవలకు ప్రస్తుతం సమాజంలో ఉన్న రేటు కంటే న్యాయవాదికి గంటకు ఇచ్చే రుసుము ఎక్కువగా ఉంటుంది
3. వెచ్చించిన సమయము మరియు అందించిన చట్టపరమైన సేవలు అధికంగా ఉన్నాయి, లేదా
4. డ్యూ ప్రాసెస్ అభ్యర్థన నోటీసులో సముచితమైన సమాచారాన్ని స్కూల్ డిస్ట్రిక్ట్‌కి మీ న్యాయవాది అందించలేదు.

ఒకవేళ యాక్షన్ లేదా ప్రొసీడింగ్ యొక్క పరిష్కారాన్ని స్టేట్ లేదా స్కూల్ డిస్ట్రిక్ట్ అసమంజసంగా ఆలస్యం చేశాయని లేదా ఈ చట్టం యొక్క సెక్షన్ ఉల్లంఘన జరిగిందని న్యాయస్థానం కనుగొన్నప్పుడు, న్యాయవాది రుసుము తగ్గించబడదు. (20 *USC* 1415[i][3][B]-[G]; 34 *CFR* 300.517)

**డ్యూ ప్రాసెస్ విచారణ ప్రొసీడింగ్ లేదా న్యాయపరమైన చర్య యొక్క ఫలితంగా ఒక ఐఇపి టీమ్ సమావేశం నిర్వహిస్తే తప్ప, ఏదైనా ఐఇపి టీమ్ సమావేశానికి సంబంధించి న్యాయవాది రుసుము ఇవ్వబడదు. విచారణ ప్రారంభం కావడానికి పది (10) రోజుల ముందు డిస్ట్రిక్ట్/పబ్లిక్ ఏజెన్సీ ఇచ్చిన సహేతుకమైన సెట్టిల్మెంట్ ఆఫర్‌ను మీరు తిరస్కరిస్తే మరియు విచారణ నిర్ణయము సెటిల్మెంట్ యొక్క ఆఫర్ కంటే ఎక్కువ అనుకూలమైనది కాకపోతే, న్యాయవాది రుసుము తిరస్కరించవచ్చు.** (20 *USC* 1415[i][3][B]–[G]; 34 *CFR* 300.517)

**మరింత సమాచారం పొందడానికి లేదా మధ్యవర్తిత్వం లేదా డ్యూ ప్రాసెస్ విచారణ కొరకు దాఖలు చేయడానికి, సంప్రదించండి:**

ఆఫీస్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ హియరింగ్స్
అటెన్షన్: స్పెషన్ ఎడ్యుకేషన్ డివిజన్
2349 గేట్ వే ఓక్స్ డ్రైవ్, సూట్ 200
శాక్రమెంటో, సిఎ 95833-4231(916) 263-0880
ఫాక్స్ (916) 263-0890

# వైకల్యం ఉన్న విద్యార్థుల కొరకు స్కూల్ క్రమశిక్షణ మరియు ప్లేస్మెంట్ ప్రక్రియలు

**స్కూల్ క్రమశిక్షణ మరియు ప్రత్యామ్నాయ మధ్యంతర విద్యాపరమైన సెట్టింగులు**

**నా పిల్లవాడు సస్పెండ్ లేదా బహిష్కరణ చేయబడతాడా?**

వైకల్యం కలిగిన ఒక పిల్లవాడు, విద్యార్థి ప్రవర్తన కోడ్‌ను ఉల్లంఘిస్తే, అతని లేదా ఆమె సెట్టింగ్ నుండి ప్లేస్మెంట్ మార్పు తగినదా అని నిర్ణయిస్తున్నప్పుడు, కేసుల వారీగా ఏవైనా ప్రత్యేక పరిస్థితులను స్కూల్ సిబ్బంది పరిగణించవచ్చు:

- తగిన మధ్యంతర ప్రత్యామ్నాయ విద్య సెట్టింగ్, మరొక సెట్టింగ్, లేదా పది (10) వరుస స్కూల్ దినాల కంటే ఎక్కువ కాకుండా సస్పెన్షన్, మరియు
- భిన్న దుష్ప్రవర్తన సంఘటనల కొరకు అదే స్కూల్ సంవత్సరంలో పది (10) వరుస స్కూల్ దినాల కంటే ఎక్కువ కాకుండా అదనపు తొలగింపులు

### పది (10) కంటే ఎక్కువ రోజులు తొలగించిన తరువాత ఏమి జరుగుతుంది?

ఒక వైకల్యం కలిగిన పిల్లవాడిని అదే స్కూల్ సంవత్సరంలో పది (10) రోజుల కొరకు ప్రస్తుత ప్లేస్మెంట్ నుండి అతడు లేదా ఆమె తొలగించబడిన తరువాత, తదుపరి రోజుల తొలగింపు సమయంలో, పబ్లిక్ ఏజెన్సీ, ఆ పిల్లవాడు సాధారణ విద్య కర్రిక్యులమ్‌లో పాల్గొనడం కొనసాగించడానికి మరియు పిల్లవాడి యొక్క ఐఇపిలో ఏర్పాటు చేసిన లక్ష్యాలను చేరుకునేందుకు పురోగమించే వీలు కల్పించాలి. అలాగే, తగిన విధంగా, ప్రవర్తన ఉల్లంఘన తిరిగి సంభవించకుండా సంబోధించడానికి రూపొందించబడిన, ఫంక్షనల్ ప్రవర్తన అసెస్మెంట్ మరియు ప్రవర్తన ఇంటర్వెన్షన్ సేవలు మరియు సవరణలను అందుకుంటాడు.

ఒకవేళ అటువంటి ప్లేస్మెంట్‌లో ఒక పిల్లవాడు పది (10) రోజులకు మించి ఉంటే, పిల్లవాడి దుష్ప్రవర్తనకి వైకల్యం కారణమా అని నిర్ధారించడానికి ఒక ఐఇపి సమావేశాన్ని నిర్వహించాలి. ఒకవేళ కుదిరితే, ఈ ఐఇపి సమావేశము సాధ్యమైతే వెంటనే నిర్వహించబడాలి, లేదా ఇటువంటి క్రమశిక్షణా చర్యను తీసుకోవాలని స్కూల్ డిస్ట్రిక్ట్ నిర్ణయించుకున్న పది (10) రోజులలోగా నిర్వహించాలి.

ఒక పేరెంట్‌గా మిమ్మల్ని ఈ ఐఇపి టీమ్ యొక్క సభ్యునిగా పాల్గొనమని ఆహ్వానిస్తారు. దుష్ప్రవర్తనను సంభోదించడానికి ఒక అసెస్మెంట్ ప్రణాళికను స్కూల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేయవలసి ఉంటుంది లేదా, ఒకవేళ మీ పిల్లవాడు ప్రవర్తన ఇంటర్వెన్షన్ ప్రణాళిక కలిగి ఉంటే, అవసరమైన విధంగా ప్రణాళికను సమీక్షించాలి మరియు సవరించాలి.

### దుష్ప్రవర్తన వైకల్యం కారణంగా కాదు అని ఐఇపి టీమ్ ఒకవేళ నిర్ధారిస్తే ఏమి జరుగుతుంది?

దుష్ప్రవర్తన అనేది పిల్లవాడు యొక్క వైకల్యం కారణంగా ప్రదర్శించబడినది కాదు అని ఒకవేళ ఐఇపి టీమ్ నిర్ధారిస్తే, వైకల్యం లేని పిల్లలపై తీసుకునే విధంగానే, స్కూల్ డిస్ట్రిక్ట్ బహిష్కరణ వంటి క్రమశిక్షణ చర్యను తీసుకోవచ్చు.(20 *USC* 1415[k][1] and [7]; 34 *CFR* 300.530)

మీరు ఐఇపి టీమ్ యొక్క నిర్ణయంతో అంగీకరించకపోతే, డ్యూ ప్రాసెస్ విచారణను ప్రారంభించమని అభ్యర్ధించవచ్చు, ఇది విచారణను అభ్యర్ధించిన తేదీ నుండి ఇరవై (20) స్కూల్ దినాలలోగా జరగాలి. (20 *USC* 1415[k][2]; 34 *CFR* 300.531[c])

సెటింగ్స్‌తో సంబంధం లేకుండా స్కూల్ డిస్ట్రిక్ట్ మీ పిల్లవాడికి ఎఫ్ఎపిఇని అందించడం కొనసాగించాలి. ప్రత్యామ్నాయ విద్య సెటింగ్స్, సాధారణ కర్రిక్యులంలో పిల్లవాడు పాల్గొనడం కొనసాగించడానికి వీలు కల్పించాలి

మరియు ఐఇపిలో వివరించిన సేవలు మరియు సవరణలు మరియు సేవల కొనసాగింపును నిర్ధారించాలి. IEP. (34 *CFR* 300.530; *EC* 48915.5[b])

# ప్రైవేట్ స్కూల్‌కు హాజరవుతున్న పిల్లలు

## తల్లిదండ్రులచే ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్చబడిన విద్యార్థులు పబ్లిక్‌గా ఫండ్ చేయబడిన ప్రత్యేక విద్య కార్యక్రమాలలో పాల్గొనగలరా?

తల్లిదండ్రులచే ప్రైవేట్ స్కూల్‌లో చేర్చబడిన పిల్లలు పబ్లిక్‌గా ఫండ్ చేయబడిన ప్రత్యేక విద్య కార్యక్రమాలలో పాల్గొనగలరు. ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు ఏ సేవలు అందించాలో నిర్ణయించడానికి స్కూల్ డిస్ట్రిక్ట్, ప్రైవేట్ పాఠశాలలను మరియు తల్లిదండ్రులను సంప్రదించాలి. వైకల్యం ఉన్న పిల్లలకు ఎఫ్ఎపిఇ అందించవలసిన స్పష్టమైన బాధ్యత స్కూల్ డిస్ట్రిక్ట్‌కు ఉన్నప్పటికీ, ఆ పిల్లలను, తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్చినప్పుడు, ఆ పిల్లలు ఎఫ్ఎపిఇ అందించదానికి ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలలో అన్ని లేదా కొన్ని సేవలు అందుకోడానికి అర్హులు కాదు. (20 *USC* 1415[a][10][A]; 34 *CFR* 300.137 and 300.138; *EC* 56173)

స్కూల్ డిస్ట్రిక్ట్ అధికారం ప్రకారము ఇంతకు ముందు ప్రత్యేక విద్య మరియు సంబంధిత సేవలను అందుకున్న ఒక ప్రత్యేక అవసరాలున్న వ్యక్తి యొక్క పేరెంట్, తన పిల్లవాడిని ఒక ప్రైవేట్ ప్రాథమిక లేదా సెకండరీ పాఠశాలలో, స్థానిక విద్య ఏజెన్సీ యొక్క అనుమతి లేదా రిఫరల్ లేకుండా చేర్చితే, ఎఫ్ఎపిఇని డిస్ట్రిక్ట్ అందుబాటులోకి వచ్చేలా చేసినా స్కూల్ డిస్ట్రిక్ట్ ప్రత్యేక విద్యను ఆ పిల్లవాడికి అందించవలసిన అవసరం లేదు. ప్రైవేట్ ప్రాథమిక లేదా సెకండరీ స్కూల్‌లో ప్రవేశానికి ముందు, సరైన సమయానికి స్కూల్ డిస్ట్రిక్ట్, పిల్లవాడికి ఎఫ్ఎపిఇ అందుబాటులోకి తేలేదని న్యాయస్థానం లేదా తగిన విచారణ అధికారి కనుగొంటే మాత్రమే పేరెంట్ లేదా గార్డియన్‌కి స్కూల్ డిస్ట్రిక్ట్ రీఇంబర్స్ చేయాలని మరియు ప్రైవేట్ ప్లేస్మెంట్ సరైనదని భావించవచ్చు. (20 *USC* 1412[a][10][C]; 34 *CFR* 300.148; *EC* 56175)

## రీఇంబర్స్మెంట్‌ను ఎప్పుడు తగ్గించవచ్చు లేదా తిరస్కరించవచ్చు?

మీ పిల్లవాడిని పబ్లిక్ స్కూల్ నుండి తొలగించడానికి ముందు స్కూల్ డిస్ట్రిక్ట్ నుండి నోటీసు ఇచ్చినా అసెస్మెంట్ కొరకు ఒకవేళ మీరు మీ పిల్లవాడిని అనుబాటులో ఉంచనప్పుడు న్యాయస్థానం లేదా విచారణ అధికారి మీ రీఇంబర్స్మెంట్‌ను తగ్గించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. మీ పిల్లవాడిని పబ్లిక్ ఖర్చుతో ఒక ప్రైవేట్ స్కూల్‌లో చేర్చాలన్న మీ ఉద్దేశ్యాన్ని మరియు మీ ఆందోళలను ప్రకటించడంతో సహా, స్కూల్ డిస్ట్రిక్ట్‌చే ప్రతిపాదించబడిన ప్రత్యేక విద్య ప్లేస్మెంట్‌ను మీరు తిరస్కరించినట్లు స్కూల్ డిస్ట్రిక్ట్‌కు సమాచారము ఇవ్వకపోతే రీఇంబర్స్మెంట్‌ను తిరస్కరించవచ్చు.

మీరు నోటీసును స్కూల్ డిస్ట్రిక్ట్‌కి వీటిలో ఎప్పుడో ఒకసారి ఇవ్వాలి:

- పబ్లిక్ స్కూల్ నుండి మీ పిల్లవాడిని తొలగించడానికి ముందు, మీరు హాజరయిన ఇటీవల జరిగిన ఐఇపి టీమ్ సమావేశంలో, లేదా
- మీ పిల్లవాడిని పబ్లిక్ స్కూల్ నుండి తొలగించడానికి ముందు కనీసం పది (10) వ్యాపార దినాల (సెలవులతో సహా) ముందు స్కూల్ డిస్ట్రిక్ట్‌కి లిఖితపూర్వకంగా ఇవ్వాలి.

### రీఇంబర్స్మెంట్‌ను ఎప్పుడు తగ్గించకూడదు లేదా తిరస్కరించకూడదు?

ఒకవేళ ఈ క్రింది వాటిలో ఏదైనా కారణం వలన మీరు స్కూల్ డిస్ట్రిక్ట్‌కు వ్రాతపూర్వక నోటీసును ఇవ్వలేకపోతే, న్యాయస్థానం లేదా విచారణ అధికారి మీ రీఇంబర్స్మెంట్‌ను తగ్గించకూడదు లేదా తిరస్కరించకూడదు:

- నోటీసు ఇవ్వకుండా స్కూల్ మిమ్మల్ని నిరోధించింది
- ఈ విధానపరమైన భద్రతల నోటీసు కాపీని మీరు అందుకోలేదు లేదా డిస్ట్రిక్ట్‌కి నోటిపై చేయవలసిన అవసరం గురించి మీకు భిన్నంగా తెలియజేయబడింది
- నోటీసును ఇవ్వడం వలన మీ పిల్లవాడికి శారీరక నష్టం జరిగే అవకాశం ఉండేది
- ఇంగ్లీష్‌లో రాయలేకపోవడం మరియు నిరక్ష్యరాస్యత మిమ్మల్ని నోటీసు ఇవ్వకుండా నిరోధించాయి, లేదా
- నోటీసుకు ఇవ్వడం మీ పిల్లవాడుకి తీవ్ర భావోద్వేగ హానికి దారి టీసేది.20 *USC* 1412[a] [10] [C]; 34 *CFR* 300.148; *EC* 56177)

## స్టేట్ ఫిర్యాదు ప్రక్రియలు

### నేను స్టేట్ కాంప్లియన్స్ ఫిర్యాదును ఎప్పుడు దాఖలు చేయవచ్చు?

ఒక స్కూల్ డిస్ట్రిక్ట్ ఫెడరల్ లేదా స్టేట్ ప్రత్యేక విద్య చట్టాలు లేదా నిబంధనలను ఉల్లంఘించినట్లు మీరు విశ్వసిస్తే, మీరు స్టేట్ కాంప్లియన్స్ ఫిర్యాదును దాఖలు చేయవచ్చు. మీ వ్రాతపూర్వక ఫిర్యాదు కనీసం ఒక ఫెడరల్ మరియు స్టేట్ ప్రత్యేక విద్య చట్టాల ఉల్లంఘనల ఆరోపణను పేర్కొనాలి. కాలిఫోర్నియా విద్య విభాగం (సిడిఇ)చే ఫిర్యాదు అందుకునే తేదీకి ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం కాకుండా ఉల్లంఘన జరిగి ఉండాలి. సిడిఇకి స్టేట్ కాంప్లియన్స్ ఫిర్యాదును దాఖలు చేస్తున్నప్పుడే, ఫిర్యాదు యొక్క కాపీని మీరు స్కూల్ డిస్ట్రిక్ట్‌కి కూడా పంపించాలి. CDE. (34 *CFR* 300.151–153; 5 CCR 4600)

ఫెడరల్ మరియు రాష్ట్ర ప్రత్యేక విద్య చట్టాలు లేదా నిబంధనల ఉల్లంఘనల ఆరోపణల ఫిర్యాదులను ఇక్కడకు మెయిల్ చేయవచ్చు:

కాలిఫోర్నియా విద్య విభాగం
ప్రత్యేక విద్య విభాగం
విధానపరమైన భద్రతల రిఫరల్ సర్వీస్
1430 ఎన్ వీధి, సూట్ 2401
శాక్రమెంటో, సిఎ 95814

ఫెడరల్ లేదా రాష్ట్ర ప్రత్యేక విద్య చట్టాలు లేదా నిబంధనలచే కవర్ చేయబడని సమస్యలకు సంబంధించిన ఫిర్యాదుల కొరకు, మీ జిల్లా యూనిఫార్మ్ ఫిర్యాదు ప్రక్రియలను సంప్రదించండి.

ఫిర్యాదును ఎలా దాఖలు చేయాలి అనే విషయంతో సహా, వివాదాల పరిష్కారం గురించి మరింత సమాచారం కొరకు, సిడిఇ, ప్రత్యేక విద్య విభాగం, విధానపరమైన భద్రతల రిఫరెన్స్ సర్వీస్‌ను (800) 926-0648 పై టెలిఫోన్ ద్వారా; 916-327-3704 పై ఫాక్స్ ద్వారా; లేదా సిడిఇ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా సంప్రదించండి

# ఈ నోటిఫికేషన్‌లో ఉపయోగించబడిన సంక్షిప్త రూపాల పదకోశం

ఎడిఆర్ ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్

సిఎఫ్ఆర్: కోడ్ ఆఫ్ ఫెడరల్ రెగ్యులేషన్స్

ఇసి కాలిఫోర్నియా ఎడ్యుకేషన్ కోడ్

ఎఫ్ఎపిఇ ఫ్రీ అప్రాప్రియేట్ పబ్లిక్ ఎడ్యుకేషన్

ఐడిఇఎ ఇండివిడ్యువల్స్ విత్ డిజబిలిటీస్ ఎడ్యుకేషన్ యాక్ట్

ఐఇపి ఇండివిడ్యువలైజెడ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్

ఒఎహెచ్: ఆఫీస్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ హియరింగ్స్

ఎస్ఇఎల్‌పిఎ: స్పెషల్ ఎడ్యుకేషన్ లోకల్ ప్లాన్ ఏరియా

యుఎస్‌సి: యునైటెడ్ స్టేట్స్ కోడ్